సాక్షి
చిత్తూరు
శనివారం । 17 । జూన్ । 2023



లక్ష్యాలను పూర్తి చేయాలి

ఉపాధి పనుల లక్ష్యాలను పూర్తి చేయకుంటే కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ గంగాభవాని హెచ్చరించారు. - 8లో



పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. - 8లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	40	27
తిరుపతి	41	28
తిరుమల	36	23
గూడూరు	43	30
నగరి	42	28

న్యూస్‌రీల్

పాల ఏకరుల అభ్యున్నతికి కృషి



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డిని కలసిన కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా

బంగారుపాళెం: వైఎస్సార్ సీపీ పటిష్టతకు, పాల ఏకరుల అభ్యున్నతికి శాయశక్తులా పని చేస్తానని పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా తెలిపారు. శుక్రవారం రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్‌గా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్, బంగారుపాళ్యానికి చెందిన కుమార్‌రాజా బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని బీసీ భవన్‌లో ఆయన చేత బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ఎండీ మాధవీలత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుమార్‌రాజా తాడేపల్లె సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవి వచ్చేలా కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్ పాల్గొన్నారు.

వెండి బిందె బహూకరణ



బిందెను ఏఈఓకు అందిస్తున్న దాత కుటుంబ సభ్యులు

కాణిపాకం(యాదమరి):కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి హైదరాబాద్ గచ్చిబౌలికి చెందిన కంభంపాటి జయరాం వెండి అష్టలక్ష్మీ బిందెను కానుకగా బహూకరించారు. శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు ఆలయానికి విచ్చేశారు. దేవస్థానం ఏఈఓను కలసి 2కిలోల 400 గ్రాముల వెండితో (సుమారు రూ.2లక్షలు)తో తయారు చేసిన అష్టలక్ష్మీ బిందెను అందించారు. దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనం కల్పించి, వేదపండితులచే ఆశీర్వచనం కల్పించారు. తీర్థ ప్రసాదాలు అందించారు.

గౌరవ వేతనానికి దరఖాస్తులు

బంగారుపాళెం: ఇమామ్, మౌజాన్ల గౌరవ వేతనం కోసం మసీదు కమిటీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి ఫిరోజ్‌అహ్మద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదాయం తక్కువ ఉన్న మసీదులు, ఆదాయం లేని మసీదు కమిటీ సభ్యులు జిల్లా వక్ఫ్‌బోర్డు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో 232 మసీదులలోని ఇమామ్‌లకు రూ 10 వేలు, మౌజాన్లకు రూ. 5 వేలు గౌరవవేతనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు తన ఫోన్ నంబర్ 8861004567, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ వసీం 8919892707 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

ముగిసిన డ్రైవర్ పోస్టుల భర్తీ ప్రక్రియ

చిత్తూరు రూరల్: జిల్లాలోని దిశా పోలీస్ స్టేషన్‌లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి డ్రైవర్ పోస్టుల భర్తీ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. చిత్తూరు ప్రశాంత్‌నగర్‌లోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఈ భర్తీ ప్రక్రియకు జిల్లా నలుమూలల నుంచి 89 మంది హాజరయ్యారు. ట్రాఫిక్ డీఎస్పీ విష్ణు రఘువీర్, డీటీసీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్‌రావు, ఆర్ఐ మధు తదితరులు ఇంటర్వ్యూలు చేశారు. మూడు రోజులపాటు జరిగిన ఎంపిక ప్రక్రియలో అర్హత సాధించిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల ఫోన్‌కే మెసెజ్‌లు వస్తాయని ఆయన పేర్కొన్నారు.

భారీగా వీఆర్వోల బదిలీ

చిత్తూరు కలెక్టరేట్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో భారీగా వీఆర్వోలను బదిలీ చేస్తూ కలెక్టర్ షణ్మోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రేడ్-1 వీఆర్వోలు 84 మంది చిత్తూరు జిల్లా పరిధిలో, అంతర్‌జిల్లా బదిలీల్లో అన్నమయ్య జిల్లా నుంచి చిత్తూరు జిల్లాకు ఇద్దరిని బదిలీ చేశారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. క్యూలైన్ కృష్ణతేజ గెస్ట్‌హౌస్ వద్దకు చేరింది. గురువారం అర్ధరాత్రి వరకు 70,896 మంది స్వామివారిని దర్శించుకోగా.. 37,546 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.07 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది.

బాబు మైండ్ గేమ్

కుప్పం పర్యటనలో చంద్రబాబు మరో సారి మైండ్‌గేమ్ ఆడారు. మూడు రోజుల పర్యటన ఖరారు కావడంతో కార్యకర్తలంతా అధినేత వద్ద తమ అసంతృప్తిని వ్యక్తం చేయాలని నిర్ణయించుకున్నారు. విషయం తెలుసుకున్న చంద్రబాబు స్థానిక నాయకులపై చిందులేసి కార్యకర్తల నోరు మూయించారు. జన సమీకరణ కోసం డబ్బు, బిర్యానీ పంచి కార్యక్రమాన్ని మమ అనిపించి వెళ్లిపోయారు. కుప్పం పర్యటనకు వచ్చిన ప్రతిసారీ జరిగే తంతేనని స్థానికులు ఉసూరుమంటూ వెనుదిరిగారు.

- అధినేతను నిలదీసేందుకు అసంతృప్తుల యత్నం
- ముందే తెలుసుకుని నాయకులపై చంద్రబాబు ఆగ్రహం
- కుప్పంకు వచ్చిన ప్రతిసారీ ఇదే తరహా నాటకాలు
- కార్యకర్తలను నోరెత్తకుండా చేసి.. పబ్బం గడుపుకుని వెళ్తున్న వైనం
- డబ్బు, బిర్యానీతో ముగిసిన మూడు రోజుల కుప్పం పర్యటన
- ఉత్తుత్తి చేరికలతో హడావుడి



సాక్షి, తిరుపతి: చంద్రబాబు కుప్పం నుంచి ఇప్పటి వరకు ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. అందులో మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈ సమయంలో కుప్పాన్ని, పార్టీ శ్రేణులకు ఎన్నో రకాలుగా మంచి చేసే అవకాశం ఉన్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. పార్టీ బాధ్యతలను కొంతమందికి అప్పగించి కార్యకర్తలను పక్కనబెట్టేవారు. స్థానిక నాయకుల స్వార్థ ప్రయోజనాలను గ్రహించిన కార్యకర్తలు ఈ మూడు రోజుల పర్యటనలోనైనా నిలదీయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని ముందే గ్రహించిన చంద్రబాబు కుప్పం చేరుకున్న మొదటి రోజే నాయకులు, కార్యకర్తల సమక్షంలో పీఎస్ మునిరత్నం, పీ మనోహర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజ్‌కుమార్, త్రిలోక్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 'మీరు చేసిన ఘన కార్యాలు చాలు.. ఇక మీరు దయచేయండి. మీ ముఖం చూపించకండి' అంటూ మండిపడ్డారు.

ముక్కున వేలేసుకున్న పార్టీ శ్రేణులు

చంద్రబాబు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో కార్యకర్తలు చల్లబడిపోయారు. నిలదీయాలనుకున్న ప్రయత్నాన్ని విరమించుకున్నారు. మండలాల వారీగా నిర్వహించిన సమీక్షలో చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలతో ఊదరగొట్టారు. పార్టీ ఆధ్వర్యంలో పెట్టిన బిర్యానీ తిని ఇంటి ముఖం పట్టారు. చంద్రబాబు వచ్చిన ప్రతిసారీ ఇదే జరుగుతోందని గుడుపల్లికి చెందిన టీడీపీ శ్రేణులు చర్చించుకుంటూ వెళ్లడం కనిపించింది. తమ సాధక బాధకాలను ఎవరికి చెప్పుకోవాలంటూ ఊసురుమంటూ వెనుదిరిగారు.

ఉత్తుత్తి చేరికలు

వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకోనున్నారంటూ గత కొద్దిరోజులుగా ఎల్లో బ్యాచ్ ఊదరగొట్టింది. చివరకు టీడీపీ కండువా కప్పుకుంది కాంగ్రెస్ పార్టీకి చెందిన డాక్టర్ సురేష్, అతని అనుచరులు సుమారు వంద మంది ఉంటారు. అయితే వీరి చేరికతో కుప్పంలో వైఎస్సార్‌సీపీకి వచ్చిన నష్టం ఏమీలేదు. ఇతనితో పాటు కొత్తపేటకు చెందిన కణ్ణన్ చేరినట్లు ప్రచారం చేసుకున్నారు. కానీ కణ్ణన్ గతకొంత కాలంగా టీడీపీలోనే ఉన్నారు. టీడీపీ నాయకుల ఒత్తిడితో ఇటీవల విజయవాడుకు వెళ్లి చంద్రబాబు సమక్షంలో కండువా కప్పుకున్నారు. అదే కణ్ణన్ తాజాగా పార్టీలో చేరినట్లు ప్రకటించుకున్నారు. ఇదిలా ఉంటే.. చంద్రబాబు మరికొందరి పేర్లు చదువుతూ వారంతా వైఎస్సార్‌సీపీ వారేనని, టీడీపీలో చేరినట్లు ప్రకటించుకున్నారు. అయితే అక్కడ డాక్టర్ సురేష్, వారి అనుచరులకు తప్ప మిగిలిన వారెవ్వరూ కనిపించలేదు. అనుచరుల పేరుతో వచ్చిన వారిలో ఎక్కువ మంది సాధారణ జనం కనిపించారు.

అనుకున్నట్టే ఎమ్మెల్సీకే కుప్పం బాధ్యతలు

మొన్నటి వరకు ఉన్న పార్టీ నాయకులపై తీవ్ర అసంతృప్తితో ఉన్న కార్యకర్తలను చల్లబరిచేందుకు వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు నటించి.. ఇదే అదునుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు కుప్పం బాధ్యతలు అప్పగించారు. ఈ పరిణామం కూడా చంద్రబాబు మైండ్ గేమ్ ప్లాన్‌లో భాగమేనని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

స్పందన కరువు

మూడు రోజుల చంద్రబాబు కుప్పం పర్యటనకు స్పందన అంతంతమాత్రమే. వారం పది రోజుల పాటు ఊదరగొట్టినా.. బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభకు అద్దె జనమే దిక్కైంది. ఒక్కొక్కరికి రూ.500, బిర్యానీ ఇచ్చి పక్క రాష్ట్రాల నుంచి పిలిపించుకున్నా.. చంద్రబాబు ప్రసంగం ప్రారంభించిన వెంటనే ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. ఇదే బస్టాండ్ వద్ద గతంలో నిర్వహించిన సభకు వచ్చిన జనంలో సగం మంది కూడా రాకపోవడం గమనార్హం.

వణికించిన మంటలు



తగలబడుతున్న ఫొటోఫ్రేమ్ దుకాణం (ఇన్‌సెట్) ఎగసిపడుతున్న అగ్నికీలలు

- తిరుపతిలో భారీ అగ్నిప్రమాదం
- ఫొటోఫ్రేమ్ షాపులో షార్ట్ సర్క్యూట్
- ఎగసిపడిన అగ్నికీలలు
- ఐదు గంటల పాటు భయం భయం

తిరుపతి క్రైమ్: శ్రీగోవిందరాజస్వామి ఆలయ ముందు భాగం, జీకార్ స్ట్రీట్‌లోని లావణ్య ఫొటో ఫ్రేమ్ షాపు అగ్నికి ఆహుతైంది. పక్కనే ఉన్న ఇళ్లకూ మంటలు వ్యాపించాయి. అప్పటికే అప్రమత్తమైన అధికారులు ప్రజలను సురక్షితంగా తరలించారు. తక్షణం ఫైరింజిన్లు రప్పించి మంటలు అదుపుచేశారు. సుమారు రూ.25 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు షాప్ యజమాని శంకర్ నాయుడు తెలిపారు.

ఎంతో ఫేమస్

లావణ్య ఫొటో ఫ్రేమ్‌లో ఎంతో ఫేమస్. ఇక్కడ రూ.10 నుంచి లక్షల విలువచేసే ఫ్రేములు దొరుకుతాయి. మూడు అంతస్తుల్లోనూ రూ.కోట్ల విలువ చేసే ఫ్రేమ్‌లను భద్రపరిచారు. కొని ఫ్రేమ్‌లకు బంగారు తాపడం, మరి కొన్ని బంగారు దేవుళ్ల ఫొటోలు తయారుచేసి విక్రయించడానికి సిద్ధంగా ఉంచారు. బిల్డింగ్‌తో పాటు అనేక వస్తువులు కాలిబూడిదయ్యాయి.

మంటలు పెరగడానికి ఇవే కారణం

ఫోటో ఫ్రేమ్ షాపు కావడం.. సింథటిక్, స్పాంజ్, ప్లాస్టిక్, రెగ్జిన్ ఫ్రేములు తయారు చేసే మెటీరియల్ విపరీతంగా మండే వస్తువులు. దీనికి తోడు ప్లైవుడ్ షీట్లు, టేక్ వుడ్, ఇలా రకరకాల కలప ఉండడంతో మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. ఇవన్నీ కూడా మండే స్వభావం ఎక్కువగా ఉండడం వల్ల క్షణాల్లో వ్యాపించాయి.

మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధం

పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో చుట్టు పక్కల షాప్ యజమానులు షాపులు మూసివేసి దూరంగా వెళ్లిపోయారు. లావణ్య ఫొటో ఫ్రేమ్ షాప్ ముందు పార్క్ చేసిన మూడు ద్విచక్ర వాహనాలు కాలిబూడిదయ్యాయి.

కూతవేటు దూరంలో చెక్కరథం

ఘటనా స్థలానికి కూతవేటు దూరంలోనే శ్రీ గోవిందరాజ స్వామి చెక్క రథం ఉంది. అయితే ఈ రథానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా టీటీడీ, పోలీసులు, ఫైర్ అధికారులు అప్రమత్తమై రథాన్ని పక్కకు జరిపారు. కొందరు సోషల్ మీడియాలో రథం కాలిపోయిందంటూ అవాస్తవాలను పోస్ట్ చేశారు. దీనిపై టీటీడీ ఈవో ధర్మారెడ్డి అసహనం వ్యక్తం చేశారు.

ఐదు గంటల పాటు శ్రమించి..

ఐదు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశాం. తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, పాకాల ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజిన్లు వచ్చాయి. మాకు నీరు అయిపోకుండా.. టీటీడీ తిరుపతి కార్పొరేషన్ వారు నిరంతరం అందజేశారు. అన్నీ కూడా కలపతో తయారు చేసిన వస్తువులు కావడంతో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి.

– ఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఫైర్ అధికారి

పథకాలు అండగా.. సేవలు దండిగా

మా కష్టం ఇది.. అని వచ్చే జనం కన్నీళ్లను తుడుస్తూ..ప్రభుత్వ సేవలను ఇంటి ముంగిటకే అందిస్తున్నాయి గ్రామ, వార్డు సచివాలయాలు.. రైతు భరోసా కేంద్రాలు.. హెల్త్ సెంటర్లు. ఈ సేవా కేంద్రాలతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పారదర్శక, విశ్వసనీయత పాలన అందిస్తోంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ సేవా కార్యాలయ భవనాలు 50శాతానికి పైగా పూర్తయి అందుబాటులోకి రాగా, మిగిలిన నిర్మాణాలు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో శరవేగంగా సాగుతున్నాయి.

- ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు
- మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పనేలేదు..
- ప్రతి సమస్యకూ గ్రామంలోనే పరిష్కారం
- రూ.191.28 కోట్లతో 732 ప్రభుత్వ భవన నిర్మాణాలు
- 524 సచివాలయాల్లో 320 భవనాలు పూర్తి
- 506 రైతు భరోసా కేంద్రాల్లో 296 అందుబాటులోకి
- 351 హెల్త్ క్లినిక్‌లలో 116 భవనాల్లో సేవలు
- శరవేగంగా మిగిలిన ప్రభుత్వ భవన నిర్మాణాలు



జీడీనెల్లూరు : నెల్లేపల్లెలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్



బంగారుపాళ్యం: మహాసముద్రంలో ఆర్‌బీకే

సాక్షి చిత్తూరు, చిత్తూరు కార్పొరేషన్: గత ప్రభుత్వంలో ప్రతి సమస్యకు వ్యయప్రయాసకోర్చి మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ అధికారులు ఉండొచ్చు ఉండకపోవచ్చు. ఉన్నా కలిస్తే అవకాశం కష్టమే. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. కానీ, నేడు పంచాయతీ కేంద్రంలోనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. ప్రజలకు సంక్షేమ పాలన సాకారమైంది. ఎప్పుడు వీలుంటే అప్పుడు అలా వెళ్లి అధికారులతో మాట్లాడి ఇలా వచ్చేస్తున్నారు. సంక్షేమ పథకాలతో పాటు పింఛన్, రేషన్‌కార్డు, ఇంటి పట్టా, కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాలు, ఎరువులు, విత్తనాలు, సబ్సిడీ సేవలు, వైద్యసేవలు పొందుతున్నారు. సచివాలయాల్లో 11 శాఖల ఉద్యోగులు ఒకే చోట విధులు నిర్వర్తిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి, ఎడ్యు కేషనల్ సహాయకులు, ఏఎన్ఎం, వెటర్నరీ సహాయకులు, సర్వేయర్, వీఆర్‌ఓ, మహిళా పోలీసు, ఎనర్జీ, వెల్ఫేర్, శానిటేషన్, అమినిటీస్, ఎనర్జీ సహాయకులను ప్రభుత్వం నియమించింది. జిల్లాలో మొత్తం 320 సచివాలయాలు నిర్మించగా, వీటి కోసం రూ.105.61 కోట్లు, ఆర్‌బీకేలను 296 కట్టగా వాటి పరంగా రూ. 50.15 కోట్లు, ఆరోగ్య కేంద్రాలను 116 ఏర్పాటు చేయగా రూ.25.32 కోట్లు ఖర్చు చేశారు. మొత్తం 732 భవనాలను నిర్మించగా వాటి కోసం రూ.181.08 కోట్లు వ్యయం చేశారు.

సచివాలయాలు

నియోజకవర్గం	భవనాలు	అంచనా వ్యయం రూ.కోట్లు	పెట్టిన ఖర్చు రూ.కోట్లు	పూర్తయిన భవనాలు
చిత్తూరు	26	9.45	5.83	19
పలమనేరు	94	35.59	19.54	55
పూతలపట్టు	100	36.35	21.69	68
జీడీనెల్లూరు	88	31.74	18.35	41
కుప్పం	81	24.57	10.38	42
పుంగనూరు	99	42.16	24.28	82
నగరి	36	13.68	5.54	13
మొత్తం	524	193.54	105.61	320

హెల్త్ క్లినిక్‌లు

నియోజకవర్గం	భవనాలు	అంచనా వ్యయం రూ.కోట్లు	పెట్టిన ఖర్చు రూ.కోట్లు	పూర్తయిన భవనాలు
చిత్తూరు	22	3.85	2.15	9
పలమనేరు	57	9.97	5.30	14
పూతలపట్టు	68	11.90	4.43	21
జీడీనెల్లూరు	56	9.80	3.98	11
కుప్పం	58	10.15	3.97	21
పుంగనూరు	71	12.42	4.84	37
నగరి	19	3.32	65	3
మొత్తం	351	61.41	25.32	116

ఆర్బీకేలు

నియోజకవర్గం	భవనాలు	అంచనా వ్యయం రూ.కోట్లు	పెట్టిన ఖర్చు రూ.కోట్లు	పూర్తయిన భవనాలు
చిత్తూరు	25	5.45	2.66	12
పలమనేరు	88	19.18	9.93	54
పూతలపట్టు	95	20.71	8.86	49
జీడీనెల్లూరు	86	18.74	8.20	41
కుప్పం	77	16.78	7.24	47
పుంగనూరు	99	21.58	11.00	77
నగరి	36	7.86	2.23	16
మొత్తం	506	110.30	50.15	296

జగనన్నకు రుణపడి ఉంటా



నా పేరు పాండియన్. మా నాన్న నాకు 3 ఎకరాల భూమి రాసి ఇచ్చాడు. పట్టా పాసుపుస్తకం కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకొన్నాను. 15 రోజుల్లోపు పాసుపుస్తకం అందించారు. -పాండియన్, రైతు, కాళికాపురం,(విజయపురం)

పక్కాగా ప్రభుత్వ భవనాలు



ప్రజలకు పల్లె ముంగిట సేవలు అందించాలనే లక్ష్యంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు పక్కాగా జరుగుతోంది. ప్రణాళికతో భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి.

– చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ

ప్రతిభకు పురస్కారం

నాడు

గత టీడీపీ పాలనలో ప్రతిభా పురస్కారాలు నామ్‌కేవాస్తే ఇచ్చేవారు. సర్కారు బడుల విద్యార్థులను ప్రోత్సహించకుండా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులను ప్రతిభా అవార్డులకు ఎంపిక చేసి ఆ సంస్థల నిర్వాహకులకు కొమ్ముకాసేవారు.

నేడు

సర్కారు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివి ప్రతిభ చాటిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి నగదు బహుమతితో పాటు మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రులను, ఆయా పాఠశాలల హెడ్‌మాస్టర్లను సత్కరిస్తోంది.

- నేడు జగనన్న ఆణిముత్యాలు జిల్లా కార్యక్రమం
- ఏర్పాట్లు సిద్ధం చేసిన విద్యాశాఖ అధికారులు
- జిల్లా స్థాయిలో 25 మంది పాఠశాల, 13 మంది జూనియర్ కళాశాలల విద్యార్థులు ఎంపిక



నాగయ్య కళాక్షేత్రం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో విజయేంద్రరావు, డీవైఈవో చంద్రశేఖర్

చిత్తూరు కలెక్టరేట్ : జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నారు. ప్రభుత్వ, జెడ్పీ, ఏపీమోడల్, కేజీబీవీ, మున్సిపల్, రెసిడెన్షియల్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్, ఏపీటీడబ్ల్యూఆర్ ఈఐ యాజమాన్యాలలో 2022-23వ సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయి టాపర్స్, ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను సత్కరించనున్నారు. ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించనున్న కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. ప్రతిభ చాటిన విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత పాఠశాల హెచ్ఎం, కళాశాల ప్రిన్సిపల్‌ను సత్కరించనున్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కేరోజా, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీఈఓ విజయేంద్రరావు తెలిపారు.

38 మంది ఎంపిక

జిల్లా స్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి 38 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. 25 మంది పదవ తరగతి, 13 మంది ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఉన్నారు. వీరికి నగదు బహుమతి,మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేయనున్నారు. పదిలో టాపర్లకు రూ.50 వేలు. రెండో స్థానం సాధించిన వారికి రూ.30 వేలు, మూడో స్థానం సాధించిన విద్యార్థులకు రూ.10వేల ఇవ్వనున్నారు. ఇంటర్‌లో నాలుగు గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించిన నలుగురికి ఒక్కొక్కరికి రూ. 50వేల నగదు బహుమతి అందజేయనున్నారు.



క్లుప్తంగా

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

పూతలపట్టు: సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎం .బండపల్లి, పాలకూరు, వావిల్‌తోట సచివాలయాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ప్రజలకు క్లోరినేషన్ చేసిన తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు.ఎంజీఎస్‌ఆర్ ఈజీఎస్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. వావిల్ తోటలోని రైతుభరోసా కేంద్రాన్ని పరిశీలించారు. అధిక దిగుబడినిచ్చే పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఏఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత


నిందితుడి అరెస్ట్ చూపుతున్న ఎస్ఈబీ అధికారులు

చిత్తూరు రూరల్: బంగారుపాళ్యం మండలంలో శుక్రవారం ఎస్ఈబీ అధికారులు దాడులు జరిపి కర్ణాటక మద్యం విక్రయిస్తున్న సురేష్‌బాబు(36), అనితను అరెస్టు చేశారు. వారి నుంచి 142 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ మోహన్‌బాబు, పృధ్వీ, సిబ్బంది కృష్ణయ్య, సుబ్రమణ్యం, కిరణ్, దినకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించింది బాబే


మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

పాలసముద్రం : కుప్పం పర్యటనలో అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదుకుంటానని టీడీపీ అధినేత చంద్రబాబు భరోసా ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని, టీడీపీ పాలనలో న్యాయం కోసం అంగన్‌వాడీలు ఆందోళన చేస్తే గుర్రాలతో తొక్కించిన ఘనత ఆయనదేనని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తీవ్రంగా విరుచుకుపడ్డారు. శుక్రవారం మశవలం గ్రామంలో రూ.కోటితో పునర్నిర్మిస్తున్న శ్రీగోవర్ధనాధీశ్వర ఆలయ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో అంగన్‌వాడీలపై చంద్రబాబుకు ప్రేమపుట్టిందని ఆరోపించారు. అంగన్‌వాడీలను అన్ని విధాల ఆదుకున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అమ్మఒడి, ఆసరా, వైఎస్సార్ తోడు, విద్యా దీవెన, వసతి దీవెన వంటి ఎన్నో పథకాల లబ్ధిని బటన్ నొక్కి నేరుగా నగదు వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తుంటే ఓర్వలేక చంద్రబాబు 'ఇదేమి కర్మ' అంటున్నారని విమర్శించారు. గడప గడపకు కార్యక్రమంలో ఎక్కడికి వెళ్లినా తాము జగనన్న పథకాలతో సంతోషంగా ఉన్నామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి ఇటువంటి పేరు ప్రతిష్ఠలు రాలేదన్నారు. పవన్‌కల్యాణ్ చెప్పులు చూపి మాట్లాడడం సంస్కారమేనా అని ప్రశ్నించారు. అన్ని వర్గాల ఆశీస్సులు ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతిపక్ష నేత చంద్ర బాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వంటి వారు ఎంతమంది కలిసినా రానున్న ఎన్నికల్లో ఎదుర్కోలేరని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు తిరస్కరణకు గురైన చంద్రబాబు ప్రజల మధ్య కులపిచ్చిని రెచ్చగొట్టి అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని నారాయణస్వామి మండిపడ్డారు.



బంగారం :
24 క్యారెట్లు 10 గ్రాములు రూ.62,000
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,550
వెండి:
హోల్‌సేల్ ధర (కిలో) రూ.73,000
రిటైల్ వెండి గ్రాము రూ.75

ఉపాధి లక్ష్యాలను పూర్తి చేయాలి

చిత్తూరు అగ్రికల్చర్: ఉపాధి హామీ పనుల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకుంటే కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ గంగాభవాని హెచ్చరించారు. శుక్రవారం డ్వామా కార్యాలయ సమావేశ మందిరంలో చిత్తూరు డివిజన్ పరిధిలోని ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలన్నారు. లక్ష్యాలను అధికమించేలా విరివిగా పనులు కల్పించి రోజువారీ పెంపుదల చూపాలని తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ , దివ్యాంగ కుటుంబాలకు ఇచ్చిన జాబ్ కార్డుల్లో 70 శాతం మేరకు పనులు కల్పించాలన్నారు. రోజూ ఉదయం 8 గంటల లోపు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా కూలీల హాజరును అప్‌లోడ్ చేయాలన్నారు. పండ్ల తోటల పెంపకానికి సంబంధించి ఈ నెలాఖరులోపు పిట్టింగ్ పూర్తి చేసి, జూలై 10 పది లోపు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. చిత్తూరు క్లస్టర్ ఏపీడీ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా చిరుధాన్యాల సాగు

- రైతుల్లో అవగాహన పెంచాలి
- జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం


మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా చిరుధాన్యాల సాగు విస్తృతం చేసేలా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. మండలి చైర్మన్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. రైతుభరోసా, పీఎం కిసాన్ పథకాలతో సంవత్సరానికి రూ.13, 500 అందజేస్తున్నారని, పంటల బీమా, పంటల నష్టపరిహారం , ఎరువులు, విత్తనాల సరఫరా, సాగు యాంత్రీకరణ పరికరాలు రాయితీపై అందజేస్తునట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు వినియోగించుకుని అభివృద్ధి చెందుతున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ మామిడి ధరలను మార్కెట్‌లో ప్రజలకు తెలిసేలా నోటీస్‌బోర్డుల్లో ప్రదర్శించాలన్నారు. వివిధ ఉద్యాన పంటల సాగు ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.

ఆర్‌బీకేలు అండ

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయ పరిధిలోనే రైతు భరోసా కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. జిల్లాలో వర్షాలు బాగా పడడం వల్ల వ్యవసాయానికి నీరు సమృద్ధిగా ఉన్నట్లు చెప్పారు. స్వయంగా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పంటలను పరిశీలించి, రైతులకు అవసరమైన సలహాలు అందజేయాలన్నారు. పలమనేరు-కుప్పం-మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ మాట్లాడుతూ పడమటి ప్రాంతాలలో చిరుధాన్యాలు పండించే రైతులను అధికారులు ప్రోత్సాహించాలని తెలిపారు. టమాటా మార్కెట్లో దళారీ వ్యవస్థపై మార్కెట్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

మామిడిని విడతల వారీగా కోయాలి

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మామిడి పంటను డిమాండ్ బట్టి విడతల వారీగా కోస్తే మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. జిల్లాలో 4 వేల హెక్టార్లలో రాగి సాగు చేస్తున్నారని, సాగు విస్తీర్ణం పెంచాలని అధికారులకు సూచించారు. రాగి సాగుకు ప్రభుత్వం రాయితీలు కూడా ఇస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి శోభారాణి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్, ట్రాన్స్‌కో ఈఈ హరి, ఏపీఎంఐపీ పీడీ రమణా రెడ్డి, డ్వామా పీడీ గంగభవాని, పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్ యజమానులు గోవర్ధన్ బాబి, ఇతర సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

ఎంఈఓ-2 పోస్టుల భర్తీకి షెడ్యూల్

చిత్తూరు కలెక్టరేట్ : ఎంఈవో-2 పోస్టుల భర్తీకి ప్రభుత్వం షెడ్యూల్ జారీచేసిందని డీఈవో విజయేంద్రరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 17న జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న సీనియర్ హెచ్ఎంల జాబితాను విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 18న కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. 19న సంబంధిత మండలాల్లో ఎంఈవో-2 విధుల్లో చేరాల్సి ఉంటుందని డీఈవో వెల్లడించారు.

సీఎం సహాయ నిధితో వేలాది కుటుంబాలకు భరోసా


పుంగనూరులో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, అమరనాథరెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కొండవీటి నాగభూషణం

- 23 మందికి రూ.26.36 లక్షలు పంపిణీ
- మంత్రి పెద్దిరెడ్డి చొరవతో బాధితులందరికీ సాయం

పుంగనూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సీఎం సహాయ నిధి అందించి వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నట్లు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కార్యాలయంలో తొమ్మిది బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి కింద రూ.8.70 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అలాగే మున్సిపాలిటీలో కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం ఆధ్వర్యంలో 14 మందికి సీఎం సహాయ నిధి కింద రూ.17.66 లక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతో ఖరీదైన వైద్యాన్ని కూడా గ్రామీణ పేదలకు అందించి ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ చెంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లలిత, కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, నరసింహులు, జేపీ యాదవ్, సాజిదా, కాళిదాసు, నాయకులు దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, రమణ, మహబూబ్‌బాషా, లక్ష్మణ్‌రాజు, మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన 20 రోజుల్లోనే..

- బడిలో పాఠాలు చెబుతుండగా గుండెపోటు


ప్రభాకర్‌రెడ్డి(ఫైల్)

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని రేణుమాకులపల్లె పంచాయతీ ఆర్.వడ్డిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పి.ప్రభాకర్‌రెడ్డి(58) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. ఎంఈఓ సిద్దరామయ్య కథనం మేరకు వివరాలు.. 1998 డీఎస్సీలో ఎంపికైన ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఉదయం పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెబుతూ ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు. సహచరులు అతన్ని సమీపంలోని మంగళంపేటకు తరలించగా అప్పటికే మృతి చెందారు. ఏప్రిల్ 11న ఉద్యోగంలో చేరిన ఆయన కేవలం 20 రోజులు మాత్రమే విధులు నిర్వర్తించారు. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులు ఉద్యోగరీత్యా సాఫ్ట్‌వేర్ రంగాల్లో పని చేస్తున్నారు. ఆయన స్వగ్రామం మండలంలోని తెట్టుపల్లె. టీచర్ మృతి విషయం తెలిసి పలువురు ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

పెద్దపంజాణి: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మరణించిన సంఘటన శుక్రవారం రాయలపేటలోని మార్కెట్ యార్డులో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పెద్దపంజాణి ఎస్‌హెచ్‌ఓ రెడ్డెప్ప కథనం..మండలంలోని రాయలపేటకు చెందిన భజంత్రీ నారాయణస్వామి(40) నుంచి కనిపించకుండా పోయాడు. ఈ నేపథ్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో అతడి మృతదేహాన్ని గ్రామస్తులు శుక్రవారం గుర్తించారు. పోలీసులు, మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం చేరవేశారు. సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి కారణాలేమిటో పోస్టుమార్టంలో తేలాల్సి ఉంది.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

చిత్తూరు కలెక్టరేట్ : నగరంలోని సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ మనోహర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఎస్సీ, ఎమ్మెస్సీ సబ్జెక్టులు బోధించేందుకు మైక్రోబయాలజీ అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఎమ్మెస్సీలో 55 శాతం ఉత్తీర్ణత ఉండి, పీహెచ్‌డీ, సెట్, నెట్ చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 17న కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించే డెమోకు హాజరుకావాలన్నారు. వివరాలకు 8520906318 నంబర్‌ను సంప్రదించవచ్చని వెల్లడించారు.

30 లోపు జనన ధ్రువీకరణ పత్రాలు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో 0–5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ జనన ధ్రువీకరణ, ఆధార్ నమోదు చేయించి అందజేయాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ పలు శాఖల అధికారులతో కలెక్టర్ వరుస సమీక్షలను నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనన ధ్రువీకరణ పత్రాలు అందేలా ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పని చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య స్థితిగతులు సంపూర్ణంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హార్టీకల్చర్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, ఇన్చార్జి డీఎంఅండ్‌హెచ్‌ఓ రాజశేఖర్ రెడ్డి, డీసీహెచ్ఎస్ నాయక్, ఐసీడీఎస్ పీడీ నాగ శైలజ మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో చేర్పులు పరిశీలిస్తాం

జిల్లాలో ఓటర్ల జాబితాలో చేరికలు, తొలగింపుల ప్రక్రియను మరోసారి పరిశీలించి జాబితాను సిద్ధం చేస్తామని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. శుక్రవారం విజయవాడ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఓటర్ల జాబితా ప్రక్రియపై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు ఫారం 6 క్లెయిములు 10,885 అందగా వాటిలో 2,065 పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఫారం-7 లో 6,380 క్లైములు అందగా 1,483 క్లైములు, ఫారం-8 2,666 క్లైములు అందగా 572 క్లైములు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. జిల్లాలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఓటర్లు 155 మంది, యువ ఓటర్లు 8312 మంది, హిజ్రాలు 109 మంది ఉన్నారని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఆర్వో రాజశేఖర్ పాల్గొన్నారు.

కాలిఫోర్నియాకు చిరుధాన్యాల తినుబండారాలు

- కలెక్టర్ చేతుల మీదుగా ఎగుమతి మార్కెట్‌కు విడుదల


ఎగుమతి ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో డీఆర్‌డీఏ మహిళా సమాఖ్య సభ్యులు తయారు చేసిన చిరుధాన్యాల తినుబండారాల ఉత్పత్తులను అమెరికాలోని కాలిఫోర్నియాకు ఎగుమతి చేస్తున్నట్లు కలెక్టర్ షణ్మోహన్ వెల్లడించారు. శుక్రవారం జిల్లాలో తయారు చేసిన ఉత్పత్తులను విదేశీ మార్కెట్‌లోకి విడుదల చేశారు. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా మహిళా సమాఖ్య ద్వారా తయారుచేసిన పలు చిరుధాన్యాల ఉత్పత్తులు చాలా బాగున్నట్లు చెప్పారు. ఈ ఉత్పత్తులకు విదేశాలలో మంచి మార్కెట్ లభించడం ఎంతో గర్వకారణమన్నారు. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రానికి ఎగుమతి చేయడం శుభపరిణామమని తెలిపారు. డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి మాట్లాడుతూ రాగి మురుకులు, సజ్జచెక్కలు, సజ్జ అరిసెలు, కొర్రలడ్డు, రాగి లడ్డూ, జొన్న లడ్డూ, సజ్జలతో చేసిన బూరెలు, జొన్న మిక్చర్ వంటి పలురకాల తినుబండారాల ఉత్పత్తుల మన్నిక ఎక్కువకాలం ఉండడం కోసం మంచి ప్యాకింగ్ మెళకువలు పాటించినట్లు తెలిపారు. జేడీఎం సరితా రెడ్డి, జిల్లా సమాఖ్య సభ్యులు నూర్జహాన్, సెల్వి, లోకేశ్వరి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం తప్పించబోయి.. టమాట వ్యాన్ బోల్తా


బోల్తాపడిన టమాట వ్యాన్

గుడుపల్లె : ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులను తప్పించబోయి టమాట వ్యాన్ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. శుక్రవారం గుడుపల్లె మండలంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వి.కోట నుంచి తమిళనాడులోని కోయంబత్తూరుకు టమాట లోడ్‌తో టాటా ఏసీ వ్యాన్ వెళుతోంది. మార్గ మధ్యంలోని గుడుపల్లె మండలంలోని డిగ్రీ కళాశాల వద్ద మెయిన్ రోడ్డులో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులను తప్పించబోయి ప్రమాద వశాత్తూ వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే ద్విచక్రవాహనదారులు పరారీ అయ్యారు. వ్యాన్ డ్రైవర్ సతీష్‌కుమార్ స్వల్పంగా గాయపడి ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు.

నగరి పురపాలక సంఘము
ఆర్.ఓ.సి.నెం.2555/2022/ఇ1 తేది: 16.06.2023
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
కమీషనరు నగరి పురపాలక సంఘమునకు సంబంధించి General Fund నుండి రూ.9.80 లక్షలకు గాను 2 పనులకు సంబంధించిన టెండరు తేదీలు ఈ క్రింది విధముగా తెలపబడినది.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేది	: 17.06.2023 ఉ. 10.00 గంటలు
2) బిడ్ డాక్యుమెంట్ తీసుకొనుటకు చివరి తేది	: 30.06.2023 సా. 04.00 గంటలు
3) బిడ్ డాక్యుమెంట్ సమర్పించుటకు చివరి తేది	: 30.06.2023 సా. 05.00 గంటలు
4) బిడ్ ఓపెనింగ్ తేది	: 30.06.2023 సా. 05.10 గంటలు

తదుపరి వివరములు https://tender.apeprocurement.gov.in/'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవలెను.
సం/- కె.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమీషనరు, నగరి పురపాలక సంఘం.

SRI VENKATESWARA VEDIC UNIVERSITY, TIRUPATI
Sponsored By TTD and Recognized by UGC
Alipiri-Chandragiri By-Pass Road, Tirupati-517502
E-PROCUREMENT NOTICE INVITING TENDER
NIT No.03/SVVEDIC UNIVERSITY/TPT/2023
Tenders are invited for Procurement of Over Head Scanner (CMOS 400Dpi Mask including computer and Display screen) book scanner for scanning old Manuscripts for Research and publication department, S.V.Vedic University, Tirupati. Bid document downloading start date: 16-06-2023@3.00PM, Bid document downloading end date: 23-06-2023@1.00PM, Technical bid opening date & time :24-06-2023 @ 11.30AM, Price bid opening date & time : 26-06-2023@ 11.30AM. Further details can be seen at e procurement platform in www.apeprocurement.gov.in & www.svvedicuniversity.ac.in
Sd/- Dr. A.Vekata Radhe Shyam
REGISTRAR (FAC)

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

AUTOMOBILES

VEHICLE FOR SALE
■ Vehicle for sale : Tractor REG NO. AP 26 CB 6301, JHON DEER GREEN 5045 D. 4 WB V2 2019 MODEL Tractor mostly used for water Tanker purpose only .Please Visit Chaganam Lalithamma Bhaskararao Memorial Trust Pellakuru Tirupati district for Physical verification contact 9440324449.

■ MDH Renault కడప, నెల్లూరు & తిరుపతి షోరూం నందు డెమో కొరకు ఉపయోగించిన గుడ్ కండీషన్‌లో ఉన్న 2022మోడల్ వాహనాలు&ఎక్స్చేంజి వాహనాలు అమ్మకానికి ఉంచడమైనది. ఫోన్ : 8374644707, 8106093285

Education

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech, Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION
■ ఒకే సం.లో 10వ తరగతి/ఇంటర్మీడియట్ దూరవిద్య ద్వారా BA, B.Com (Gen/Comp. Sci), B.Sc, BBA, MBA, M.A, M.Com కోర్సులందు అడ్మిషన్లు జరుగుచున్నవి. 9494873721.

ONE SITTING
■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com,B.Sc, BBA, B.Tech,M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati. 7416478396, 7416478395.

Real Estate

FLATS FOR SALE
■ Ready to Occupay తిరుపతి, S.V.అగ్రికల్చరల్ కాలేజి సమీపమున, పేరూరు గ్రామానికి దగ్గరలో రెరా మరియు తుడా అప్రూవల్ తో నిర్మించిన సిద్దార్థ అవెన్యూలో 3 BHK & 2 BHK ఫ్లాట్‌లు అమ్మకమునకు సిద్ధంగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 96524 30332, 97008 01226.

HOUSE FOR SALE
■ 1800చ.అ. ఇండిపెండెంట్ హోమ్ ఫర్ సేల్, ప్రశాంత వాతావరణం @ స్వర్ణముఖి నగర్, చంద్రగిరి, Owner: ఫోన్ : 9176551201

PLOTS FOR SALE
■ తిరుపతి-రామచంద్రాపురం వెళ్లే 100Feets రోడ్డులో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఆర్కిడ్ స్కూల్, శ్రీ చైతన్య, ఎమరాల్డ్స్ కాలేజీలు, విష్ణు ప్రియ విల్లాస్‌కు చేరువలో మరియు Veritaas సైనిక్ స్కూల్, సిద్దేశ్వర్ మందిర్, C.రామాపురం దగ్గరగా అం. రూ.55,000 లకే Land Conversionతో, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో ప్లాట్స్ అమ్మబడును. త్వరపడండి. 7799412641.

■ East, North & West Faced Residential Plots (25 to 60 Ankanams. Rs. 70K per Ankanam) for Sale in Smart City Tirupathi. Just 250 Mtrs. to NH18A with 33ft Access Road. Ph:8187881879

TO-LET
■ East Face 3 BHK Flat Available in Garuda Gateway, Upparapalli Check Post, Near Padmavati Mahila University, Tirupati. ✆ 9573007974.

Services

బంగారం కొనబడును
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును.స్పాట్‌క్యాష్. 8886 177 699

HEALTH CARE

DIABETOLOGIST
■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబొరేటరి, ఇ.సి.జి. పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటీస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

PERSONAL CARE

CHANGE OF NAME
■ నేను గుత్తి ధనలక్ష్మి (DOB: 30/10/1962) W/o. గుత్తి రెడ్డి దేవేంద్ర రెడ్డి అనబడు నేను ఇకపై గుత్తి రెడ్డి ధనలక్ష్మి అని పేరు మార్చుకుంటిని. R/o. H.No.7/745A, స్వశ్రీ నగర్, Rly కోడూరు, అన్నమయ్య జిల్లా.

Wanted

■ Wanted Computer, Xerox Operator in NET Center from 8 A.M to 8P.M, Salary: 10,000, Add: Akkarampalli, Tirupati, 9100577855.

■ నైల్ లిమిటెడ్ లెడ్ రీసైక్లింగ్ ప్లాంట్, గాజులమండ్యం నందు పనిచేయుటకు Shift Supervisor, Maintenance Engineer, ITI Fitter, Drivers కావలెను. Qual: B.Sc./ B.Tech/Diploma in Mechanical, 9177689818, Karthik@nilelimited.com

■ Wanted Teachers for High School English, Maths, Social, Physics to work at Pakala Branch, Contact Cell: 7569115822.

■ ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్, రూం బాయ్స్ మరియు గర్ల్స్ పనిచేయుటకు కావలెను. హోటల్ గోపీకృష్ణ, Old తిరుచానూరు రోడ్డు, తిరుపతి, 8886602345, 8099980999.

■ VIP's ఇంట్లో పేషెంట్‌ను చూసుకోవడానికి స్త్రీ/పు అటెండెంట్లు కావలెను ఆయా, వార్డ్‌బాయ్స్, నర్సులు, వంటవారు,RMP. Dr. Q:5th- Degree, 10-30 వేలు జీతం, భోజనం+రూం ఫ్రీ, Hyd. 7993583999

■ Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- work from home 15000 to 18000/- ✆ 9346416039.

■ ఫెయిర్ లింక్స్ మ్యాట్రిమోని, తిరుపతి ఆఫీసు నందు పనిచేయుటకు డిగ్రీ/ పీజీ చదివిన మహిళలు కావలెను. జీతం: 12 to 18K, సంప్ర: 9393432112.

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ (మగ) తిరుపతి, ప్రకాశం రోడ్డు వద్ద పనిచేయుటకు వెంటనే కావలెను,ఆకర్షణీయమైన జీతం,EPF,ESI& ఇతర సౌకర్యములు. 9676713981, 7386664901.

■ తిరుపతిలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. Timings: 9 A.M to 2 P.M, 5 P.M to 10 P.M, Salary: 8 K to 10K, ✆ 89777 00084, 63049 41825.

■ DATA ENTRY OPERATORS-2 POSTS (Degree With Computer Knowledge) & Accountants - 2 Posts (B.Com With 2 Years Exp) and Supervisors - 2 Posts (Inter Or Degree) For Export Company in Gudur, Goginenipuram. Male Ony. Good Salary. Cell : 9704869923, 8309910866.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ ఆర్డర్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి.95738 33520,90598 33520.

■ పరిశ్రమ హౌస్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ. : 90/-
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించే ముందు పాఠకులు పరిశీలించుకోవలసిందిగా మనవి. ప్రకటనలపై ఈ దినపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.